

## ముగ్ధమనోహరంగా చిన్నారి కళాకారుల నృత్య విన్యాసాలు

నాంపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త : కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో ప్రముఖ నాట్యగు రువు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు నిర్మల ప్రభాకర్ నేతృత్వంలో ఆమె శిష్యుల శాస్త్రీయ భరతనాట్య నృత్యవిన్యాసాలు ముగ్ధమనోహరం గా ఆహుతుల ను అబ్బురపరిచాయి. కళా ప్రతిభాపాటవాలను వెలికితీసి పదునుపెట్టి ఆణిముత్యాల్లాంటి కళా కారులుగా తీర్చిదిద్దుతున్న గురువు నిర్మల ప్రభాకర్ ను, ప్రోత్సహిస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఎంతగానో అభినం దించి చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు.



హైదరాబాద్ వార్త

## 'పుష్ప' నటుడు జగదీష్‌ను అరెస్ట్ చేసిన పంజాగుట్ట పోలీసులు



హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త: 'పుష్ప' సినిమాలో అల్లుఅర్జున్ పక్కన సహాయ నటుడి పాత్ర పోషించిన జగదీష్ (కేశవ)పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఓజూనియర్ ఆర్టిస్టు మరో వ్యక్తి ఉన్నప్పుడు ఫోటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని బెదిరింపులకు పాల్పడిన జగదీశ్‌ను పంజాగుట్ట పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. జగదీష్ వేదింపులతో పంజాగుట్ట పరిధిలో నివాసం ఉంటున్న ఓమహిళ (జూనియర్ ఆర్టీస్టు )గత నెల 29న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘనటపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు మహిళ ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. మహిళ గత నెల 27న ఓవ్యక్తితో ఉన్న సమయంలో ఆమెకు తెలియ కుండా జగదీష్ ఫోటోలు తీశాడు. ఆతర్వాత ఆమెను బెదిరించాడు. దీంతో మనస్తాపానికి గురైన మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈకేసులో అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్న బండారు జగదీశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆత్మహత్య చేసుకున్న మహిళతో గతంలో జగదీష్‌కు సినీరంగం లో పరిచయం ఉండదని పోలీసులు తెలిపారు.

## అంబేద్కర్ చేసిన సేవలు అభినందనీయం

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.జగదీష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, ఆర్‌పి కాలనీ, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్‌లలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతిలో జగదీష్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## కళ్లకు కట్టిన శ్రీకృష్ణరాయబార, శయన ఘట్టాలు

రవీంద్రభారతి, డిసెంబరు 6 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కల్పన కళానికేతన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శ్రీ తిరుపతి వెంకటకవుల విరచిత పాండవోద్యోగ విజయాల పౌరాణిక పద్యనాటకం నుండి నైవేలి కృష్ణ, పి.సాంబశివారెడ్డి, డి.జంగయ్యగౌడ్ తదితరుల నటుల అద్భుత నటనతో ప్రదర్శింపబడిన శ్రీకృష్ణరాయబారం ఘట్టం, శయన ఘట్టంలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొని ఆద్యాత్మికలోకాల్లో విహారింపజేశాయి. డా. ఎం.కె.రాము సభాధ్యక్షతన జరిగిన సభాకార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, కవి, నటుడు డా. అక్కిరాజు సుందరరామకృష్ణ, ప్రముఖ నటుడు, గాయకుడు డా. పులిగడ్డ హనుమంతరాయశర్మ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ దిడ్డి సుధాకర్ తదితరులు

# హస్తానికి హ్యాండిచ్చిన గ్రేటర్ ఓటర్

### గ్రేటర్‌లో కాంగ్రెస్‌కు ఏమైంది..?

### ఒక్కసీటు రాకపోవడంపై నేతల అంతర్మథనం

### వ్యతిరేక ఓట్లు బిజెపి చీల్చడం వల్లేనని వాదన

హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మెజార్టీతో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే తెలంగాణ అంతటా గెలిచినప్పటటికీ హైదరాబాద్‌లో మాత్రం ప్రభావం చూపలేకపోయింది. దీంతో ఆపార్టీలో అంతర్మథనం జరగుతుంది. బిఆర్‌ఎస్‌పార్టీ వైపే ఇక్కడి ప్రజలు ఎందుకు మొగ్గుచూపారు. కాంగ్రెస్ ఇలా డీలాపడి పోవడానికి కారణమేంటనే చర్చ ఇప్పుడు నగరమంతా జరగుతుంది. ముందుగా హైదరాబాద్ అంటే గుర్తుకువచ్చేది ఐటీ.. చాలా వరకు ఐటీదిగ్గజ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల అనేక పరిశ్ర మలు ఉన్నాయి. ఇక్కడ సరైన అభివృద్ధి సుస్థిరమైన ప్రభుత్వం లేకుంటే నష్టపోతామని వ్యాపారులు, ఉద్యోగులు,వివిధ రంగాలల్లో నిపు ణులు భావించడం వల్ల కాంగ్రెస్‌కు ఓట్లు తగ్గిపోయి నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గత పది సంవత్సరాల్లో చూసుకుంటే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా కొత్తఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు,మెట్రో విస్తరణ లాంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయి. ఈఅబివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ రావాలని భావించడం కూడా కాంగ్రెస్ ఓటమికి కారణమని అంటు న్నారు. అంతేకాదు బిఆర్‌ఎస్ మళ్లీ అధకారంలోకి వస్తే హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్‌బెడ్‌రూంలు ఇస్తామన్ హామీ ఇవ్వడంతో ఇక్కడి పేద, మధ్యతరగతి కుటుంబాలు కూడా బిఆర్‌ఎస్‌కు ఓటువేశాయని చెబుతున్నారు. అంతేకాకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేక ఓటును బిజెపి పార్టీ చీల్చడంతో చాలా నియోజకర్గాల్లో ఆప్రభావం కాంగ్రెస్‌పార్టీపై పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**స్థానిక నాయకుల నుంచి అందని మద్దతు..** నగరంలోని చాలా నియోజకవర్గాల్లో స్థానిక నేతలు టికెట్ ఆశించినా వారికి రాకుండా చివరి నిమిషంలో వచ్చిన నేతలు టికెట్లు ఇవ్వడంతో వారు పార్టీలో కొనసాగినప్పటికీ అభ్యర్థులకు సహకరించలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రేటర్‌లోని 24 నియోజకవర్గాల్లో ఒకటిరెండు స్థానంల్లో రెండోస్థానంలో నిలవగా చాలా స్థానాల్లో కాంగ్రెస్ మూడోస్థానికి పరిమితైంది. గెలుపుగుర్రాల పేరుతో కొత్తగా వచ్చిన నేతలను ఎన్నికల బరిలో దింపడం వల్లే విజయావకాశాలపై దెబ్బపడిటన్లు పార్టీ వర్గాలు భావవిస్తున్నాయి. చివరి నిమిషంలో బిఆర్‌ఎస్ నుంచి వచ్చిన నేతలకు మూడుస్థానాల్లో అవకాశం కల్పించగా వారు రెండోస్థానంలో నిలిచారు. అలాగే ఎల్‌బినగర్‌లో మధుయాష్కీ, సనత్‌నగర్‌లో కోట నీలిమ, కంటోన్మెంట్‌లో గద్దర్‌కూతురు, అంబర్‌పేట్‌లో పోటీ చేసిన రోహిన్‌రెడ్డి, గోషామహాల్‌లో పోటీ చేసిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మూడోస్థానానికి పరిమితమయ్యారు.

# రేషన్‌కార్డులు ఇప్పటికైనా వచ్చేనా..?

- ఆహార భద్రతపై ఆశలు
- పెండింగ్‌లోనే లక్షల్లో దరఖాస్తులు
- ఏళ్లతరబడి ఎదురుచూస్తున్న లబ్దిదారులు
- సంక్షేమ ఫలాలు అందక ఇబ్బందులు
- కొత్త సర్కార్‌పై గంపెడాశలతో ప్రజలు



హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త: కొత్త ప్రభుత్వం ఏర్పాట్లుతో ప్రజల్లో కొంగొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఆరుగ్యారెంటీ సంక్షేమ పథకాల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని తక్షనమే అమలు చేయాలని కోరుతున్నారు. అయితే ఆయా పథకాలకు రేషన్‌కార్డులు కీలమైతే మాత్రం తమకు నిరాశ తప్పదని వాటిని ఇప్పటివరకు పొందనివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వ రేషన్‌కార్డులు జారీ చేయాలని కోరుతున్నారు. కార్డులు లేక ఏళ్లతరబడి సంక్షేమ పథకాలకు దూరమయ్యాయమని, రేషన్‌బియ్యం పొందలేకపోతున్నామని పలువురు అంటున్నారు. నూతన ప్రభుత్వమైన తమకు రేషన్‌కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో కార్డులు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు. కొత్తకార్డులు పొందేందుకు కొందరు, ఉన్నకార్డుల్లో మార్పులు చేర్పులకు మరికొందరు దరఖాస్తు చేసుకుని ఏళ్లుగడుస్తున్నాయి. అయినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తకార్డులు జారీ ప్రక్రియ నిలిచిపోవడంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు మళ్ళీ మోక్షం కలుగలేదు. ఈక్రమంలో 2020లో లాక్‌డౌన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డు ఉన్న లబ్దిదారులకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.2వేల నగదు అందించారు. రేషన్‌కార్డు లేకపోవడంతో చాలామంది ప్రభుత్వ సాయం అందకుండా పోయింది. ఈక్రమంలో లాక్‌డౌన్ ముగిసిన తర్వాత 2021 జూలైలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేసినట్టే చేసి ఉన్నట్టుండి ఆప్రక్రియను నిలిపివేసింది. దీంతో చాలామందికి కొత్తకార్డులు అందకుండా పోయాయి. కొన్నింటికి మాత్రమే మోక్షం కలగగా అధిక సంఖ్యలో దరఖాస్తులు పేరుకుపోయాయి.

**ఓపెన్ కాని లాగిన్..** ప్రస్తుతం ఉన్నకార్డుల్లో మార్పులు, చేర్పులకోసం ఈపాస్ సైట్‌ను వినియోగించేందుకు ప్రభుత్వం లబ్దిదారులకు అవకాశం కల్పించింది. ఈసవ రణల దరఖాస్తులను తహసీల్దార్లు క్షేత్రస్థాయి లో పరిశీలించి జిల్లా పౌరసరఫరాల అధికారుల కు పంపాల్సి ఉంటుంది. కానీ రెండున్నరేళ్లుగా లాగిన్ ఓపెన్ కాకపోవడంతో నూతన కార్డులు మంజూరు కావడం లేదు. ఉమ్మడి కుటుంబాల వివరాలు మార్పు లు చేయాల్సి వస్తే ముందుగా కార్డులో నుంచి పేరు తీసేయాల్సి ఉంటుంది. చాలామంది ఇప్పటివరకు ఉమ్మడి కార్డుల నుంచి పేరు తొలగించుకొని నూతన కార్డుల కోసం దరఖఖాస్తు చేసుకున్నారు. కార్డులు మంజూరుకాకపోవడంతో వారికి నిరాశే ఎదురైంది. ఉన్నకార్డుల్లో పేరు లేకపోవడం, కొత్తకార్డు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**రేషన్‌కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందక..**

కొత్తరేషన్‌కార్డుల మంజూరులో గత ప్రభుత్వం వ్యవహరించిన విధానంపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కనీసం ఎన్నికల ముందైన రేషన్‌కార్డులు ఇస్తారని ఆశపడ్డ వారికి నిరాశే ఎదురైంది. ఎన్నికలకు ముందు తెరపైకి తెచ్చిన గృహలక్ష్మి, బిసిలకు రూ.లక్షల ఆర్థిక సాయం, డబుల్‌బెడ్‌రూం, కళ్యాణలక్ష్మి తదితర పథకాలకు రేషన్‌కార్డులనే ప్రమాణికంగా తీసుకోవడంతో కొత్తగా పెళ్లై రేషన్‌కార్డు రానివారు అనర్హులు కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పాటు రేషణ్‌కార్డులు మూర్పులు చేర్పులకు అవకాశం లేకపోవడంతో కూడా తీవ్రంగా అవస్థ పడుతున్నారు.

**సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ప్రమాణికం..**

ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో రేషన్‌కార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలులో కూడా ఈకార్డులే కీలకం కానున్నాయి. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యానికి రేషన్‌కార్డులు తప్పనిసరి కాగా వాటిని వీలైనంత త్వరలో మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన ఎల్‌బి స్టేడియం

సైఫాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: టి-పిసిసి నేత రేవంత్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రిగా ఇతర నేతలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న నేపధ్యంలో బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియం సర్వాంగ సుందరంగా తయారైంది. ఉదయం నుంచి రాత్రి వరకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎల్‌బి స్టేడియం చుట్టు ప్రకల ప్రాంతాలు సందడిగా మారాయి. ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు స్టేడియం మొత్తాన్ని పరిశీలించారు. అనంతరం సమావేశమై స్టేజీ ఎక్కడ నిర్మించాలి, ప్రజాప్రతినిధుల గ్యాలరీ, వివిపిల గ్యాలరీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గ్యాలరీ, ప్రజలు, అభిమానులు ఎక్కడ కుర్చోవాలి, ఎన్ని కుర్చిలు వేయాలి, ట్రాఫిక్, మంచినీరు తదితర సమస్యలపై విస్తృతంగా చర్చలు జరిపారు. అలాగే ఉదయం నుంచి రాత్రి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.హెచ్.హనుమంతరావు, మందడి అంజన్‌కుమార్‌యాదవ్, మహేష్‌కుమార్‌గౌడ్, అనిల్‌కుమార్ యాదవ్, కార్పోరేటర్లు తదితరులు సందర్శించారు. ఎల్‌బి స్టేడియం చుట్టూ భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, జెండాలు, తొరణాలు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని సంవత్సరాల తరువాత తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ ఎల్‌బి స్టేడియంలో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నది. కాగా స్టేడియంకు వచ్చే కార్యకర్తలు, నాయకులు ఎంతో సంతోషంతో, ఉత్సహంగా వచ్చి వెళ్ళారు.

## సనత్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా : ఎమ్మెల్యే తలసాని



మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న గణేష్ దేవాలయం ధర్మకర్తలు

కంటోన్మెంట్,డిసెంబర్ 6 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గం ప్రజలు తనపట్ల చూపిన ప్రేమాభిమానాలను ఎన్నటికి మరువలేమని సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బారీ మెజార్టీతో 3వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా బుధవారం బిఆర్‌ఎస్ నాయకులు నియోజకవర్గంలోని జలమండలి, జిహెచ్‌ఎంసీ, దేవదాయ శాఖల అధికారులు తలసానికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల పండితులు శ్రీనివాస్ యాదవ్‌కు వేద మంత్రాలతో అశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం ప్రభు, జిఎం హరిశంకర్, గణేష్ దేవాలయం ధర్మకర్తలు ఓదెల సత్యనారాయణ, జయరాజ్, సదానంద్ గౌడ్, ఆలయ ఈఓ అన్నపూర్ణ, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాడుదాం

### ఎంఆర్‌పీఎస్ ముషీరాబాద్ నేతలు



ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ

ముషీరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధనకై కలసి పోరాడుదామని ఎంఆర్‌పీఎస్ నేతలు పిలుపునిచ్చారు. బుధవారం భోలక్‌పూర్‌లోని ఇంద్రానగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, బబూజగ్జీవన్‌రామ్ విగ్రహాతరే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ ముషీరాబాద్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ, నాయకులు నందగిరి నర్సింగరావు, చిలక ఎల్లయ్యమాదిగ, అమ్మగూడెం దశరథ్‌మాదిగ, ఇల్లందు ఎల్లయ్యమాదిగ, పాపిడిరాజు మాదిగ, రాంపాక వెంకటేష్‌మాదిగ పాల్గొన్నారు.

## నైతిక విలువలు విద్యార్థుల ఉన్నతికి మార్గాలు : సుజాతా నాయుడు



హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త: విద్యార్థులు చదవుతోపాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలు కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత విజయాలు సాధిస్తారని క్రీక్‌ప్లానెట్ స్కూల్ ప్రధానోపాధ్యా యురాలు సుజాత నాయుడు అన్నారు. ఈమేరకు బుధవారం క్రీక్‌ప్లానెట్ స్కూల్ వీనస్ క్యాంపస్‌లో "సంగం"పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు మంచి భావాలే బాటలు వేస్తాయని వారి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. "కాస్మిక్ లాంబిగస్ "అనే థీమ్ ఆధారంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అహుతులను అలరించాయి. "ప్లాస్టిక్ రీయూజ్ "తో చేసిన మోడల్స్ చూపరులను ఆలోచింపజేశాయి. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను తిలకించడానికి భారీగా తరలివచ్చారు. ఈకార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారిద్దాం

**బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు**



సమీక్షా సమావేశంలో చర్చిస్తున్న బీజేపీ నేతలు

ముషీరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా సమీక్షించుకుంటూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారిద్దామని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు సూచించారు. బుధవారం బీజేపీ అంబర్‌పేట్ సమీక్షా సమావేశం బర్‌కత్‌పురాలోని నగర కార్యాలయంలో కన్వీనర్ శ్యాంరాజు నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబర్‌పేట్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి సి.కృష్ణ యాదవ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత 30 రోజులుగా జరిగినటువంటి ఎన్నికల పరిణామాలను, ఓటింగ్ సరళిని, పోలింగ్ బూత్ వారీగా వచ్చిన ఫలితాలపై చర్చించారు. అనంతరం సి.కృష్ణయాదవ్ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థిని ప్రకటించిన రోజు నుండి ఫలితాల విడుదల వరకు తనకు సహకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావుకు, నియోజకవర్గంలోని రాష్ట్ర, నగర వివిధ మోర్చాల నాయకులకు, డివిజన్ అధ్యక్షులకు, శక్తి కేంద్ర ప్రముఖులకు, పోలింగ్ బూత్ అధనయక్షులకు, కార్యదర్శులకు, కార్యవర్గానికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి అంబర్‌పేట నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాల్సిన బాద్యత మనందరిపైనా ఉందని అన్నారు. అందరం కలసికట్టుగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేద్దామని వారు సమావేశంలో ఉన్న నాయకులను ఉద్దేసించి కోరటం జరిగింది. ఈ సమావేశంలో కార్పోరేటర్ వై.అమృత, నగర బీజేపీ ఉపాధ్యక్షులు కే.రమేష్‌యాదవ్, బీజేపీ అధికార ప్రతినిధి ఏడెల్లి అజయ్‌కుమార్, సూర్యప్రకాష్ సింగ్, జి.ఆనంద్‌గౌడ్, కృష్ణకుమార్, కేసరి నర్సింహా రావుయాదవ్, నాగభూషణంచారి, చుక్కజగన్, ఎం.మధుసూదన్‌యాదవ్, శ్రీకాంత్, శేర్‌సాగర్, మైలారం రాజు, రొయ్యల కృష్ణ, కే.రాంచందర్, కోదూరు సురేష్‌కుమార్, బల్వీర్ పాల్గొన్నారు.

## నకిలీ నగలను పెట్టి ఒరిజినల్ నగలతో ఉడాయించిన మాయలేడి అరెస్టు



ఆభరణాలను చోరి చేసిన మాయలేడిని చూపిస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై రవి

తార్నాక, డిసెంబర్ 6 ప్రభాతవార్త: కస్టమర్ మాదిరిగా బంగారు నగల షాపుకు వచ్చిన ఓ మాయలేడి తన వెంట తెచ్చుకున్న నకిలీ బంగారు నగలను పెట్టి ఒరిజినల్ నగలతో ఉడాయించిన కిలాడిలేడిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం. చిత్తూర్ జిల్లా తిరుపతికి చెందిన వేమూరి భాస్కర్ రెడ్డి కుమార్తె (26) ప్రైవేట్ ఉద్యోగి గా పనిచేస్తుంది. ఇదిలా ఉండగా గత నెల 24న హబ్సిగూడలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నగల షాపుకు వచ్చింది. బంగారు గొలుసులు చూపించమని సేల్స్ ఎగ్జిక్యూటీవ్ అంకుష్ సుగంధిని అడిగింది. దీంతో అతను గొలుసులు చూపిం చాడు. అతను చూపించే క్రమంలోనే అకస్మాత్తుగా తన వెంట తెచ్చుకున్న నఖిలి గొలుసును ట్రేల్ పెట్టి సుమారు రూ.2.08,500 విలువజేసే 39.962 గ్రాముల ఒరిజినల్ గొలుసును అపహరించి పారిపోయి హబ్సిగూడలో ఆర్టీసీ బస్సు ను ఎక్కి పంజగుట్టలో దిగింది. అక్కడ ఉన్న అట్టికా గోల్డ్ కంపెనీలో తాకట్టుపెట్టి నగదును తీసుకొని వెళ్లింది. తాకట్టు పెట్టిన రూ. 2.08,500 నగదును తన స్నేహితుడికి ట్రాన్స్‌ఫర్ చేసింది. ఇదిలా ఉండగా మలబార్ గోల్డ్ షాపులో బంగారు గొలుసుల స్టాక్‌ను చెక్ చేసిన సిబ్బందికి నఖిలి గొలుసు కనిపించింది. దీంతో సేల్స్ ఎగ్జిక్యూటీవ్ చేసిన ఫిర్యాదుతో ఇన్స్‌పెక్టరర్ ఆంజనేయులు నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన ఓ.యూ క్రైం ఎస్సైసిహెచ్.రవితో పాటు సిబ్బంది మరో షాపులో ఆమె ఇదే తరహాలో చోరికి యత్నిస్తుండగా పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా అట్టికా గోల్డ్ కంపెనీ మేనేజర్, మరో ఉద్యోగి పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ పాటుపడాలి



ఖానాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పుర ప్రముఖులు రామేశ్వరం నర్సిహ్మా, అమరేందర్‌రెడ్డిలు

నార్సింగి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అం బేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా పేర్కొన్నారు. బుధవారం అంబద్కేర్ వర్ధంతిని పురస్క రించుకొని కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, నార్సింగి సహకార సంఘం చైర్మన్ టి.కృష్ణలతో కలిసి నర్సిహ్మా అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ స్వాతంత్ర్యం సంపాదించుకున్న తరువాత రాజ్యాంగాన్ని నిర్మించేందుకు అంబేద్కర్ ప్రపంచ దేశాలన్ని తిరిగి ముఖ్యమైన అంశాలను సేకరించారని వివరించారు. దళిత జాతిలో పుట్టి అడుగడుగునా అవమానాలు ఎదుర్కొని మొక్కవోని దీక్షతో, పట్టు దలతో ఉన్నత చదువులు చదువుకొని భారతావని అంతా ఆచరించే రాజా ్యంగను రచించారని తెలిపారు. అంటరాని తనంను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటాలు, ఉద్యమాలు అమోఘమన్నారు. ఓవైపు తెల్లదొరలు, మరోవైపు అంటరాని తనం పేరుతో స్వదేశం వారు చీదరించుకున్నా పట్టువదులని విక్రమార్కుడిలా చదువుకొని అంబేద్కర్ ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అనితర సాధ్యమని పేర్కొన్నారు. నేటి యువత అంతా అంబేద్కర్ ఆశయ సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

### అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బండి రమేష్



కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం కూకట్‌పల్లి నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్ పాల్గొని అంబేద్కర్‌కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా నలిచిపోయారని పేర్కొన్నారు. ప్రధానంగా కెపిహెచ్‌బి కాలనీ 4వ ఫేస్, మూసాపేట్ వై జంక్షన్, ఫతేనగర్, బోయిన్‌పల్లి, మూసాపేట్‌లోని పలు కాలనీలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, మహిళా నాయకురాలు పుష్పారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాకు అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, మాజీ కౌన్సిలర్ కె.రమేష్, రఘు, నయీమ్, రాజేష్, ప్రవీణ్, కృష్ణరాజ్‌పుత్, యాదగిరి, మల్లికార్జున యాదవ్, అప్పారావు, సంతోష్, శ్రీను, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియంత పాలనను స్వస్తి చెప్పారు : యాదగిరి



అడ్డగుట్టలో టీ.యు.ఎస్.సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.యాదగిరి

అడ్డగుట్ట, డిసెంబర్ 6 ప్రభాతవార్త: రాష్ట్రం లో పదేండ్ల నియంతను అహంకార పాలకుడిని ఓడిం చడంతో తెలంగాణ ఉద్యమ కారులకు ఊపిరి పీల్చుకు న్నట్లైందని అడ్డగుట్ట వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు ఎస్.యాదగిరి తెలపారు. బుధవారం అడ్డగుట్టలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ నియంత పాలనను అంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కారులు పనిచేశారన్నారు. దృష్ట పాలనను కూల్చుదానికి నిరంతరం పోరాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉద్యమ కారులను ప్రోత్ ్సహించాడన్నారు. ఈ కార్యక్రమంలో టీయు ఎస్ ప్రతినిధులు ప్రఫుల్ రామ్‌రెడ్డి, కె.సి.ఎస్. ప్రసాద్, పద్మజా, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటారని ఆశిస్తున్నాం

### బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్

హైదరాబాద్,డిసెంబరు 6,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటారని ఆశిస్తున్నామని నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఆయనకు యావత్ ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర బిసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్ బుధవారం ఒక్రపకటనలో తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం తెలంగాణ బిసి ఉద్యోగులకు ఒక శుభసూచికంగా భావిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు పడిన బాధలు వర్ణనాతీతమని అలాంటి నిరంకుశ ప్రభుత్వం వెళ్ళి ప్రజాస్వామ్య ప్రభుత్వం రావడం సంతోషంగా ఉందన్నారు. ఈప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు బకాయి పడ్డ డిఏలను పిఆర్సీ లను కొత్త ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి క్రిమిలేయర్ పరిమితిని పెంచాలని కోరారు. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిసి మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి.రమా, ఉపాధ్యక్షులు సాయికిరణ్‌గౌడ్, వంశీధర్, చక్రధర్, శామీమ్, రామరాజు వర్మ తదితరులు ఉన్నారు.

### బాధితులకు సత్వర న్యాయం అందిస్తాం..

## నిందితులను అరెస్టు చేయిస్తాం



సమావేశంలో పాల్గొన్న బాధితులు, జ్యూరీ సభ్యులు

సైఫాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్ జరిగిన లీగల్ క్లినిక్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి దళిత, ఆదివాసీ మహిళలు పాల్గొని అత్యాచారాలు, హత్యలు, సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులు, దోపిడీలు, దాడులను రోదిస్తూ వివరించారు. వీరి బాధలను వినడానికి జ్యూరీ సభ్యులుగా పిసిఆర్ సేల్ ఎస్‌పి లావణ్య, డిఓపి ప్రతినిధిగా పిపి శ్రీవాణి, మహిళా కమీషన్ సభ్యులు సెక్రటరీ సుభద్ర, సభ్యురాలు కవిత, సాంఘీక సంక్షేమ శాఖ నుంచి సుబ్బలక్ష్మి, ప్రొఫెసర్ పద్మజాషా, ఖలీద్ పర్వీనా, ప్రొఫెసర్ శోభాతదితరులు పాల్గొనగా ఈ సమావేశానికి దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిందితులను అరెస్టు చేసేలా చూస్తామన్నారు. గడ్డం ఝాన్సీ మాట్లాడుతూ నవంబరు 25వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు మహిళలపైన, బాలికలపైన హింసను రూపు మాపడం కోసం ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## అరుంధతినగర్‌లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చిక్కడపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లో డివిజన్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో భారతరత్న బిఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహ హాజరై అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత ముఠానరేశ్, పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, హెచ్.హనుమంతు, ఎంబి.కృష్ణ, ఇ.విఠల్, ఎం.భాస్కర్, గణేష్, నరేశ్, సురేశ్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు వజ్రాల సరస్వతి, సుజాత, పుష్ప పాల్గొన్నారు.

**భారత రాజ్యాంగ నిర్మాతఅంబేద్కర్..** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాల వీధిలో జరిగిన కార్యక్రమంలో వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు.



శంభీపూర్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన కార్పొరేటర్లు

దుండిగల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, ఆవుల పావని జగన్ యాదవ్, బొర్రా దేవి చందు ముదిరాజ్, సుజాత శ్రీనివాస్, విజయలక్ష్మీ సుబ్బా రావు, కో ఆప్షన్ చంద్రగిరి జ్యోతి సతీష్‌లు శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీగా ఉన్న కుత్బుల్లాపూర్, మల్కాజగిరి నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనది : మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, డిసెంబర్ 6, ప్రభాతవార్త : అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనందరిపై ఉందని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గృహకల్ప, 60 గజాలలో అంబేద్కర్ విగ్రహానికి 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, ఎస్సీ ఎస్టీ సెల్ పెద్దలు, రాజీవ్ గృహకల్ప వాసులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో కాంగ్రెస్ మరింత పుంజుకుంటుంది: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త: రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల కోసం భవిష్యత్తులోకాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని పి.విజయారెడ్డి పేర్కొంటున్నారు. సమీక్షా సమావేశంలో ఆమె కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు సూచించారు. గెలుపు, ఓటములు రాజకీయంలో సహజమేనని, నియోజకవర్గంలో పోయినా, కాంగ్రెస్ అధికారంలోకి రావడం వంటివి చూడాలని విజయారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన గ్యారంటీలను ప్రజలకు అందేవిధంగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆమె హితవు బోధించారు. కాంగ్రెస్ ప్రజల కోసం సమాలోచించి నిర్ణయం తీసుకుంటుందని ఏదైనా హామీలు వంటివి ఇస్తే ఇచ్చి చూపిస్తుందని, అదేవిధంగా సుస్థిరపాలన అందిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఆచితూచి ముందుచూపుతో ముందడుగు వేస్తుందని విజయారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బస్తీల, కాలనీల పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



టీడీపీ నగర కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ముషీరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త: టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వంటి ఎందరో రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా లోయం ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ నగర కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు, సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అనుగుణంగానే టీడీపీ స్థాపించబడిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సేవలు అందించిన అంబేద్కర్‌ను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, జి.యాదగిరిగౌడ్, భవాని శ్రీనివాస్, యాదగిరి, ఎస్.ప్రకాష్, బి.రాజు, భానుప్రకాష్, కిరణ్, భిక్షపతి పాల్గొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్-2023

చిక్కడపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త: గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్-2023 కార్యక్రమాన్ని ముషీరాబాద్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు డాక్టర్ గిడియోన్ బాబు వివరించారు. 22న సాయంత్రం రామ్‌నగర్‌లోని ఆర్టీసి కాలనీలో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా బైబిల్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ పి.సంజీవరావు పాల్గొని ప్రసంగిస్తారని, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐసియుటి అధ్యక్షుడు(టిసిసి) బిషప్ విల్సన్ సింగం, బిషప్ ములకల భాస్కర్, రెవరెండ్ సామ్ అబ్రహం(పిపిసి), జాయ్ చెరియన్(యుపిఎఫ్), రెవరెండ్ బిపి.డానియెల్ ప్రకాశ్(ఎంబిబిసి), రెవరెండ్ కొమ్ము సాగర్(ఎస్ఎస్‌టిఐ), సిఇఒ ఐసీఎం డాక్టర్ ఎస్.అబ్రహం, రక్షణ టీవీ సిఎండి జక్కుల బెన్హర్, ఎన్జీఓస్ నెట్‌వర్క్ చైర్మన్ ఎం.ఎడ్వర్డ్ సామ్యూల్, ఎస్‌టటి.ప్రకాశ్(ఎంబిబిసి, చైర్మన్) తదితరులు పాల్గొంటారన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే లాస్య





అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్, చొల్లేటి రమేశ్ తదితరులు, తుకారాంగేట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 6 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక ్కరు పయనించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పికెట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు నివేధిత, పనస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**లాస్యకు అభినందనలు తెలిపిన నోముల ప్రకాశ్..** కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన లాస్యకు మారేడ్‌పల్లి న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్, క్లబ్ మెంబర్, సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్త చొల్లేటి రమేశ్‌లు లాస్యకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

**అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : లింగాని**

**అడ్డగుట్ట..** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌రు ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కారో ్పరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం తుకారాంగేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల రాజు, వసంత, దేవయ్య, శ్రీనివాస్ గౌడ్, అయోధ్య, శ్రీరాములు, రామా దేవి తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఇటుక శ్రీ కిషన్ మాదిగ**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం బోయిన్‌పల్లి మార్కెట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి రాజు, జ్ఞానేశ్వర్ గౌడ్, వెంకట్ యాదవ్,బాబేందర్ పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాలు మరువలేనివి : శంకర్ రావ్**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లతోనే బలహీనవర్గాలు విద్యా,ఉద్యోగ రంగాల్లో అభివృద్ధిచెందారని దక్షిణ మధ ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్‌తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ సెంట్రలో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి రవిందర్, నాయకులు స్వామి, యుగంధర్, నర ్సింహ్మారెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంతటి అఖండ విజయాన్ని అందించిన మీ రుణం జన్మలో తీర్చుకోలేనిది

### ఎమ్మెల్యే వివేకానంద



సమావేశంలో మాట్లాడుతున్న వివేకానందను

జీడిమెట్ల, డిసెంబర్ 6, ప్రభాతవార్త : తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే కెపి వివేకానందను గెలిపించినందుకు 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శ నగర్ ఆడిటోరియం నందు బుధవారం కార్పొరేటర్ బి.విజయ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సమావేశానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పట్టుదల, కార్యాచరణతో నాకు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో అఖండ విజయాన్ని అందించిన మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదన్నారు. గత రెండు పర్యాయాలు సీఎం కెసిఆర్ ఆశీర్వాదాలు, కెటిఆర్ సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామనాని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ గెలుపుతో మనపై మరింత అంకిత భావంతో పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.సుధాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయరాం, సుబ్బారెడ్డి, ఎండిగౌస్, సిరాజ్, ఖాజామియా, లక్ష్మీనాథ్, లక్ష్మన్‌గౌడ్, ఖాదర్, ఓంకార్‌రెడ్డి, అర్షద్, ఎం.శ్రీనివాస్, కార్తికగౌడ్, సతీష్, రాజేష్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదిన మహాపడి పూజా



గోషామహల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈయేడు కూడా భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదిన నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 18పడులతో అయ్యప్పస్వామి సామూహిక మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి, ప్రధాన కార్యదర్శి విజయ్ బాస్కర్, కోశాధికారి మాడిశెట్టి రాకేష్‌లు తెలిపారు. ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప స్వామి కార్యాలయంలో మహాపడి పూజ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమలై అయ ్యప్పస్వామి దేవాలయంలో పూర్వ మేల్ శాంతి పూజారి బ్రహ్మశ్రీ విష్ణునంబూద్రి హాజరై శబరిమలై తరహాలో అయ్యప్పమహాపడి పూజను నిర్వహించన్నుట్లు తెలిపారు. ఈకార్యక్రమంల బాస్ ప్రతినిధులు విజేందర్‌రెడ్డి, కళ్యాణ్, మధు, వై.అశోక్, నరేష్,కట్ట హరికృష్ణ, జగదీష్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన భజరంగ్‌సేనా



అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 6ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో కృష్ణపక్షం నవమిని పురస్కరించుకుని,తెలంగాణలో జరిగిన స్వారత్రిక ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులుగా గెలిచిన రాజాసింగ్ విజయోత్సవం సందర్భంగా గౌలిగూడ రామమందిరం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,సిటి అధ్యక్షులు మనోజ్,వై.శ్రీనివాస్‌రావు,కరన్‌వోరా, సునీల్‌అగర్వాల్, నందకిషోర్ అగర్వాల్,అజయ్‌నాయుడు,రాఘవకుమార్,నరేష్ పాల్గొన్నారు.



నార్సింగి మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తున్న చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

## టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళ్లు

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 6ప్రభాతవార్త: అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని టిఎన్‌జిఓ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం .ముజీబ్ హుస్సేన్ పూలమాలవేసి నివాళ్లు ఆర్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఎం ముజీబ్‌హుసే ్సన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,బిసి వర్గాల అభ్యున్నతికే ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్‌కుమార్,కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సభ్యులు ఖాలీద్ అహ్మద్,బి.శంకర్,ముఖీంఖురేషీ,శ్రీధర్ నాయుడు, మహ్మద్ వహీద్,ముస్తాఫా షరీఫ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ టిఎస్ఎస్‌పిడిసిఎల్ నూతన కార్యవర్గం ఎన్నిక




నూతన కార్యవర్గంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య

హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త: విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (విఏవోఏటి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలో టిఎస్ఎస్‌పిడిసిఎల్ కంపెనీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈమేరకు బుధవారం మింట్‌కాంపౌండ్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా డి.వీరస్వామి, కార్యదర్శిగా కొరడాల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ -కె.కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ -వి.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ -బి.శ్రీనివాసులు, కె.హరీష్‌కుమార్, జనరల్ సెక్రటరీ -కె.వెంకట్, అడిషనల్ జనరల్ సెక్రటరీ - ఎ.నాగరాజు, జాయింట్ సెక్రటరీ -ఎం.జానయ్య, రాజు, ఫైనాన్స్ సెక్రటరీ -రాజేష్, ఉమెన్ సెక్రటరీ -ఎన్.తేజస్వినీ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు-ఎన్.శంకర్, ఎం.సత్తయ్య, ఎస్.జగదీశ్, ఎస్.రవికుమార్, మనిరామ్, అడ్మినిస్టేటివ్ సెక్రటరీగా టికె అనిల్‌కుమార్‌లు ఎన్నుకున్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్

చిక్కడపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నేత తుడుం రాజేందర్, ఉదయ్‌ఫౌండేషన్ చైర్మన్ మహిళా నాయకురాలు తుడుం లక్ష్మి రాజేందర్ అన్నారు. బుధవారం భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూలస్తంభాలుగా రాజ్యాంగాన్ని రూపొందించి, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కుల, మతభేదం లేకుండా విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి ఇండియ రాష్ట్ర అధ్యక్షుడు దైనంపల్లి మల్లికార్జున్, నాయకులు హనుమానాయక్, సైదులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే సబితమ్మను ఎమ్మెల్యేగా గెలిపించాయి: పద్మారెడ్డి



సబితారెడ్డిని అభినందిస్తున్న పద్మారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ చేసిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమమే ఆమెను మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాయని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మారెడ్డి అన్నారు. సబితారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా ఆమె కార్పొరేషన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె.శిశుపాల్‌రెడ్డి, మహేశ్వరం రెడ్డిజెఏసి అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సోషల్ మీడియాప్రతినిధి రేణుకయాదవ్‌లతో కలిసి సబితారెడ్డి నివాసానికి తరలివెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం పద్మారెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అహర్నిషలు పనిచేసిన సబితారెడ్డిని ప్రజలు ఆదరించడం హర్షణీయమన్నారు. సబితారెడ్డి చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి నేతల సత్కారం



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న పోగుల దయాకర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని బుధవారం బిఆర్ఎస్ నేత పోగుల దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్యనగర్ కాలనీ నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ విజయానికి పాటుపడిన ప్రతి ఒక్కరికి రుణ పడి ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ప్రజల కోసం పనిచేసేవారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కాలనీ నేతలు పోగుల ఎల్లారెడ్డి, వెంకటేష్, కృష్ణమోహన్, సత్యనారాయణ, చందర్, సతీష్ ముదిరాజ్, విజయ్‌కుమార్, సత్యనారాయణచారి, నరేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, రాజు గుప్త, రాకేష్‌కుమార్ తదితరులు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు

**హయత్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని పెద్దఅంబర్‌పేట 9వ వార్డు కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. రాజగోపాల్ రెడ్డి ఘర్‌వాపసీలో బీజేపీ నుంచి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కారులో మంత్రి పదవి సాధించి రాష్ట్రాభివృద్ధికి కృషిచేయాలని మురళీధర్‌రెడ్డి ఆకాంక్షించారు.



చంపాపేటలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు (ప్రభాతవార్త, సైదాబాద్)

## సబితమ్మ వల్లే మహేశ్వరంలో గులాబి జెండా ఎగిరింది: ఉద్యమకారులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారిగా బిఆర్ఎస్ పార్టీని గెలిపించి ఎమ్మెల్యే అయిన పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డిని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమకారుడు, జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ప్రధానధర్మకర్త బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు సబితమ్మను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ సబితమ్మ వల్లే మొట్టమొదటి సారిగా ఎన్నికల్లో నియోజకవర్గంలో గులాబి జెండా ఎగిరిందని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కోసం ఆమె పడ్డ కష్టం బిఆర్ఎస్‌కు లాభించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్ ముదిరాజ్, వెంకటాచారి, సుధాకర్, సయ్యద్ ఫిరోజ్ అహ్మద్, సలీం, బొమ్మకంటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి : చిలుక



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఉపేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ప్రజలకు అనేక హక్కులు కల్పించారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, అల్లేటి కిరణ్‌కుమార్‌మహారాజ్, పెద్దవూర సైదులు, రాజునాయక్, నభీ, సలీమ్, భాస్కర్‌నాయక్, సిరిసి, పింటో, విజయ్, మనీదీప్, రాజు, టిల్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో అంబేద్కర్‌కు నివాళి : పారిజాత



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్‌పేట్‌లో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత, వెనుక బడిన వర్గాల వారికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయం



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** దళిత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కృషిచేశారని దళిత, బహుజన సంఘాల ఐక్యవేధిక ప్రతినిధులు ఎర్రవీందర్, పారందస్వామి అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా దేశంలోని దళిత, వెనుకబడిన వర్గాలఅభివృద్ధికోసం ఆయన ఎంతో కృషి చేశాడని, ఆయన స్ఫూర్తితో దళిత, బహుజనులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. హయత్‌నగర్‌లో తొర్రూర్-ఇంజాపూర్ చౌరస్తాలో కాటెపాక స్కైలాబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, బోడ బిక్షపతి, ఆవుల సురేందర్, రాజ్‌కుమార్, క్యాదాసు సతీష్, లింగం, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ గీత తదితరులు

**ఉప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఉప్పల్ సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం, ఉప్పల్ చౌరస్తాలో జరిగిన డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతివేడుకల్లో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి, కార్యదర్శి కె.జగన్, వి.బి.నరసింహా, మాస శేఖర్, పి.నర్సింగ్‌రావు, మహేందర్, రాంచందర్, యాదగిరి, ఆటో బాలు, గణేష్, రాజు, షెడ్యూల్ కులాల సంఘం నేతలు పాల్గొన్నారు. అదే విధంగా బిజెపి డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురునేతలు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అదే విధంగా పాత ఇందిరానగర్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుండె పుణేందర్ ఆధ్వర్యంలో నేతలు గంజాయి నర్సింగ్‌రావు, తోకట రాజు, మద్దూరి చింటూ, ఒకాసు నరేందర్, పెద్దల కిరణ్, మర్రి సురేష్, చెరుకు అభి తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్‌కు నాయకుల ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్



నివాళులర్పిస్తున్న మందడి విజయసింహారెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఓల్డ్ మలక్‌పేటలోని పోచమ్మ దేవాలయంవద్ద కాంగ్రెస్ నాయకుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాబు శ్రీనివాస్, చౌకి రవికుమార్, చౌకి విజయ్‌కుమార్, ఆకుల రాజు, నక్క అమరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

**మూసారాంబాగ్‌లో...** మూసారాంబాగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు షేక్ అక్బర్, మందడి విజయసింహారెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బద్దం సురేందర్‌రెడ్డి, పోలం రవీందర్‌యాదవ్, బోనగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో...** మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొక్క మధుసూదన్‌రెడ్డి, ఎల్‌బి శాస్త్రి, వరప్రసాద్, సందీప్, రాజు, ఉదయ్, దినేష్, మల్లేష్ పాల్గొన్నారు.

**బిఎస్‌పి ఆధ్వర్యంలో...** మలక్‌పేట నియోజకవర్గంలో బిఎస్‌పి అధ్యక్షుడు అడెపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుమన్, యాదేశ్వర్, శివ, రాకేష్, దుర్గాప్రసాద్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఘన సత్కారం



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న విజయరంగా

**ఎల్‌బినగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మూడవ సారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లైన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగ, ఓమ్ని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సందీపరెడ్డి, సతీష్‌రెడ్డి, పీపుల్ సంజీవని హాస్పిటల్ డైరెక్టర్ కృష్ణమోహన్‌రెడ్డి, స్నేహ ఫౌండేషన్ మనవి అనురాధ, లయన్ శైలజ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అంతర్జాతీయ లయన్ సేవా సంస్థ పిన్ను బహూకరించి రాబోయే ఐదు సంవత్సరాలు ప్రజలకు మరింత సేవలు అందించాలని, లయన్స్ క్లబ్ తరఫున కూడా ప్రభుత్వ పథకాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియపరిచారు.

## మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో అయ్యప్పలకు అన్నప్రసాదం వితరణ



అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద అందజేస్తున్న దృశ్యం

**ఎల్‌బినగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. డాక్టర్ మొగులపల్లి ఉపేందర్‌గుప్తా నేతృత్వంలో చాలా సంవత్సరాలుగా అయ్యప్పస్వామి భక్తులకు 41 రోజులపాటు అన్నప్రసాదాన్ని అందించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న వందలాదిమంది స్వాములకు మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. బుధవారం 16వ రోజు సుమారు 1300మంది స్వాములకు అన్నప్రసాదాన్ని అందించడం జరిగిందని ఉపేందర్‌గుప్తా తెలిపారు. నవంబర్ 21 నుండి డిసెంబర్ 31వరకు అయ్యప్పస్వామి భక్తులకు నిత్యఅన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం కొనసాగిస్తామని చెప్పారు. అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు, సభ్యులు, స్వాములు నాకు దైవ సామానులని వారికీ స్వామి కృప ఉంటుందన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నంత కాలం అంబేద్కర్ పేరుంటుంది: బైగళ్ళ బాలమణి

**సరూర్‌నగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** సూర్యచంద్రులు ఉన్నంత వరకు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్, దళిత మహిళా నాయకురాలు బైగళ్ళ బాలమణి స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లో ప్రధానమైన గాయత్రీనగర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపకులైన బాలమణి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె అంబేద్కర్‌తో పాటు బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారనన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, హాతీరాం, జిల్లా ఉపేందర్, మామిడి నరేందర్‌గౌడ్‌లతో పాటు బైగళ్ళ ఓం ప్రకాశ్, దండు యాదయ్య, అర్జున్, కుశాల్, మల్లేషం, శ్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : కోసికే ఐలయ్య



మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపకురాలు బైగళ్ళ బాలమణి

**తుర్కయాంజాల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ యువజన సంఘం నాయకులు నల్లవెల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 22వ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని ఆయన రాజ్యాంగ సృష్టికర్త అని అన్నారు. అనంతరం ఇంద్రమ్మ కాలనీకి చెందిన వాకిటి జ్యోతి వెంకటేష్ దంపతుల కుమారుని ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి హనుమంత్‌గౌడ్, దూదిమెట్ల వెంకటేష్ యాదవ్, వేముల శంకర్, బాయ్ ముత్క శ్రీనివాస్, శేఖర్ యాదవ్, కుల వివక్ష పోరాట సమితి నాయకులు భాస్కర్, ఎండి షఫీ, కేశవులు, హనుమంత్ రెడ్డి, ఉపేందర్, పగడాల వెంకటేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న పాత నేరస్థుడిపై రౌడీ షీట్ నమోదు



మంజునాథ్ (ఫైల్ ఫోటో)

**వనస్థలిపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ బెదిరించి, దౌర్జన్యానికి దిగి డబ్బులు, ఇతర విలువైన వస్తువులను తీసుకున్న పాత నేరస్థుడిపై వనస్థలిపురం పోలీసులు రౌడీ షీట్ నమోదు చేసారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం శారదానగర్‌లో నివాసముంటున్న పోతబోయిన మంజునాథ్ (26) సెల్ఫ్ ఎంప్లాయి. మంజునాథ్ గతంలో ఇతరులను బెదిరించి, దౌర్జన్యం చేసి వారి వద్దనున్న నగదు, విలువైన వస్తువులను తీసుకుని భయబ్రాంతులకు గురి చేసేవాడు. మంజునాథ్‌పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో 8 కేసులున్నాయి. వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు జైలుకు వెళ్లేవాడు, వనస్థలిపురం, ఇతర ప్రాంతాలలో రాత్రిళ్లు తిరుగుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ, శాంతి భద్రతలకు ఆటంకం కలిగించేవాడు. ఈ నెల 2వ తేదీన నగరంలోని అడ్డగుట్ట సొసైటీ, కెపిహెచ్‌బి కాలనీలో నివాసముండే పీల ఈశ్వర్‌గణేష్ (22) మంజునాథ్‌పై వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈశ్వర్ గణేష్ ఫిర్యాదుపై వనస్థలిపురం ఎసిపి భీంరెడ్డి ఆదేశాలమేరకు ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి మంజునాథ్‌పై రౌడీ షీట్ నమోదు చేసారు. మంజునాథ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## మల్లాపూర్‌లో సీనియర్ సిటీజన్ నూతన భవనం ప్రారంభం : ఎమ్మెల్యే బిఎల్ఆర్



సీనియర్ సిటిజన్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మల్లాపూర్‌లో సీనియర్ సిటీజన్ నూతన భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ స్వయం కృషితో నిర్మించుకున్న భవనానికి అన్ని వసతులు కల్పిస్తామని హామినిచ్చారు. భవనంలో సీనియర్ సిటీజన్స్‌కు అవసరమైన లైబ్రరీ, యోగా, ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు ప్రభుత్వ పథకాలు అందేవిదంగా చూస్తానని చెప్పారు.

**ఉషశ్రీని అభినందించిన ఎమ్మెల్యే...** వివిద సేవా కార్యక్రమాలతో పాటు ముఖ్యమైన సందర్భాలల్లో అన్న ప్రసాద వితరణ చేస్తున్న చేవూరి ఉషశ్రీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించి శాలువాతో సత్కరించారు. నూతన భవనంలో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని చేవూరి ఉషశ్రీ చేయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, గోకుల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టి.మల్కయ్య, సాంబశివరావు, పిఎన్.స్వామి, చేవూరి సుదర్శన్, ఆసరా రాష్ట్ర నాయకులు, పి.నాగేశ్వర్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం పాలకమండలి



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మహేశ్వరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డికి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కార్యక్ర మంలో దేవాలయ కార్యనిర్వాణాధికారి శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు మధు సాగర్, మధుసూధన్‌రెడ్డి, శైలజ, తిరుమలేష్, యాదగిరి, కిరణ్ కుమార్, సురేష్‌గౌడ్, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి ఉప్పల్ సిపిఐ నేతల సత్కారం



కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావును సత్కరిస్తున్న ఉప్పల్ సిపిఐ నేతలు

**ఉప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సిపిఐ మేడ్చల్‌జిల్లా కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం సభ్యులు ఎస్.శంకర్‌రావు, మండల కార్యదర్శి పి.రామనారాయణ, కాప్రా కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు ఎమ్మెల్యే కూనంనేనిని కలిసి సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కూనంనేని గెలుపు పార్టీకి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పట్ల అపార అనుభవముందని, గతంలో ఎమ్మెల్యేగా ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు. మళ్లీ అసెంబ్లీలో సిపిఐ వాణిని వినిపిస్తారని పేర్కొన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, విద్యార్థి, నిరుద్యోగ యువత, మహిళల సమస్యలను గళమెత్తి పరిష్కారం చూపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నేతలు పాల్గొన్నారు.

## భారతరత్న అంబేద్కర్ సేవలు మరువ లేనివి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మ ర్రి రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 67వవర్ధంతి సందర్భంగా బుధవారం మల్కాజిగిరి పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గూడ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన సంస్కరణలు తలపెట్టారన్నారు. యువత అయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, సునితరామయాదవ్, నాయకులు బద్దం పరుశరామ్‌రెడ్డి, ఏకె మురుగేష్, జీ.కె హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**వినాయక్‌నగర్‌లో...** వినాయక్‌నగర్‌డివిజన్ వినాయక్‌నగర్‌లో అరుణ జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే దేశానికి వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తిగా అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, రాష్ట్ర నాయకులు వీకె.మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, ఉమామహేశ్వరి, నాయకులు మంగేష్, నీలం శ్రీనివాస్, మడిపడిగె జగదీష్ గౌడ్, సాయి సురేష్, నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.